

Regd No. M 1118

వంపుటం 48 సంచిక 157

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K NAGESWARA RAO

శనివారం 18 8-1962 ★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు



త్రిపుర ప్రాంతంలో సరిహద్దు రక్షణ బాధ్యత సైన్యాల కైవసం

పాక్ సేనల సమీకరణ ప్రమాదం ఎదుర్కొనేందుకు ప్రభుత్వం చర్యలు

లోక్‌సభలో రక్షణమంత్రి కృష్ణమీనన్ వెల్లడి: ఒప్పందం ఉల్లంఘించిన కరాచీకి అధిక్షేపణ

న్యూఢిల్లీ, ఆగస్టు 17:

త్రిపురా ప్రాంతంలో పాకిస్తాన్ సైన్యాలను సమీకరిస్తున్నందున ఆ సరిహద్దు రక్షణ బాధ్యతను సైన్యం స్వీకరించిందని, రక్షణ మంత్రి శ్రీ వి. కృష్ణమీనన్ ఇవాళ లోక్‌సభలో వెల్లడించారు. ఇంకా అక్కడికి సైన్యాలను పంపలేదుకాని, అవసరమైతే పంపుతామని, ఈ లోగా, అస్సాం రైఫిల్ దళాన్ని బలపరుస్తున్నామని ఆయన చెప్పారు.

లోక్‌సభలో శ్రీ ఎస్. సి. వర్మన్ ప్రశ్నకు శ్రీ మీనన్ పై విధంగా సమాధానమిచ్చారు. త్రిపురాసుంచి పాకిస్తానీలు దొంగచాటుగా పాకిస్తాన్‌లో ప్రవేశించకుండా నివారించేందుకు పాకిస్తాన్ సేనలు సమీకరిస్తున్నదా అని అడిగా, పాకిస్తాన్ ఉద్దేశ్యాలేమిటో తెలుసుకోగలగటం కష్టమని మీనన్ అన్నారు. ఆ ప్రాంతంలో ఉభయ ప్రభుత్వాలు కుదుర్చుకున్న ఒప్పందాన్ని పాకిస్తాన్ తృణీకరించడం జరిగింది. ఇందుకు పాకిస్తానుకు అక్షేపణ తెలిపాం. ఇంకా ఇతర చర్యలు తీసుకుంటున్నాం. [illegible] త్రిపురలోని కేంద్రపాలిత ప్రభుత్వం గానీ, డిప్యూటీ కమిషనర్ గానీ కలుగజేసుకోలేదా అని ప్రశ్నించగా, కాని ఘర్షణం కూడా పరిస్థితి యథాప్రకారంగానే ఉందని కూడా మీనన్ తెలియజేశారు.

పాక్ విమానాల అతిక్రమణ

3 మాసాల్లో 7 సార్లు జరిగినట్లు మీనన్ వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 17 పాకిస్తాన్ గడచిన మూడు నెలల్లో 7 సార్లు భారతీయ విమాన పరిధిలోనికి అతిక్రమించినట్లు రక్షణమంత్రి కృష్ణమీనన్ నేడు లోక్‌సభలో వెల్లడించారు.

కిటిలో మూడు అతిక్రమణలు యుద్ధ విరమణ హద్దు ప్రాంతంలో మిగతావి ఇతర భాగాలలో జరిగినవనీ ఈ సందర్భంలో పాకిస్తాన్ ప్రభుత్వానికి అక్షేపణలు పంపామనీ ఆయన తెలిపారు. సమితి ప్రధాన సైనిక పరిశీలకునికి ఫిర్యాదు చేశామనీ కూడా ఆయన అన్నారు. వారి జవాబు కోసం ఇంకా ఎదురుచూస్తూ వున్నామని కూడా అన్నారు.

నేపాలీ విమాన ప్రమాదం

ఖట్మండు, ఆగస్టు 16 ఈనెల 1 వ పశ్చిమ నేపాల్‌లో నేపాలీ విమానం కూలిపోగా మరణించిన 10 మందిలో 7 శవాలను విన్న ధారీ పట్టణానికి తీసుకొచ్చారు. కాని వాతావరణం అనుకూలంగా లేనందున నేడు హెలికాప్టర్ తీసుకు వెళ్లి శవాలను తూర్ కురిలో నేపాలీ రాయబారి శ్రీ భాలా కేదర్ బజాజ్ కి అప్పగించారు.

మిగిలిన 5 శవాలను ప్రమాద స్థలం వద్ద విన్నికి దహనం చేశారు.

మైసూరు వైద్య కళాశాలల్లో ప్రవేశం

సుప్రీంకోర్టు ఉత్తర్వు

న్యూఢిల్లీ, ఆగస్టు 16: మైసూరు రాష్ట్రంలోని ఇంజనీరింగు, వైద్య కళాశాలలలో ప్రవేశాల విషయంలో ఇకపై తుదితీర్పులు చేయకుండా మైసూరు ప్రభుత్వాన్ని నిషేధిస్తూ సుప్రీంకోర్టు నేడు ఉత్తర్వులు జారీ చేసింది.

అయితే ఇదివరకే జరిగిన ప్రవేశాలకు ఈ ఉత్తర్వులవల్ల భంగం లేదు. మైసూరు ప్రభుత్వం గుర్తించిన వైద్య, ఇంజనీరింగు తదితర కాంతిక కళాశాలలో 68 శాతాన్ని మనుకబడిన వర్గాలకూ జాతులకూ కేటాయించిన మూడు చేసిన ఉత్తర్వుకు వ్యతిరేకంగా 24 [illegible] దాఖలు చేయడంతో—

3-వ ప్రణాళికలో ఉక్కు ఉత్పత్తి లక్ష్యం పునఃపరిశీలన

రూర్కెలా ఫ్యాక్టరీ అనుకున్నటు సాగకుండా ఉన్న ఫలితం: లోక్‌సభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 17:

మూడవ ప్రణాళికలో ఉక్కు ఉత్పత్తికి నిర్దేశించుకొన్న లక్ష్యాన్ని పునఃపరిశీలించుకోవలసిన అవసరం కలిగిందని ఉక్కు, భారీపరిశ్రమల మంత్రి సి. సుబ్రహ్మణ్యం నేడు లోక్‌సభలో అన్నారు.

రూర్కెలా కర్మాగారంలో ఉత్పత్తి అవుతున్న ప్రకారం పాటించటానికి అవసరాన్ని కలగట్టు, హిందూస్థాన్ స్టీల్ లిమిటెడ్ యాజమాన్యాలు కర్మాగారాలలో విస్తరణ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఉక్కు కర్మాగార నిర్మాణ ప్రారంభించటంలో కొంత జాప్యం జరగటమూ ఇందుకు కారణాలని ఆయన పేర్కొన్నారు.

ఏటేటా ఉత్పత్తికి ఈ ప్రణాళికలో పెట్టుకొన్న లక్ష్యాన్ని మూడు తరాలు పాటించవలసి వుంటుందని ఆయన అన్నారు.

పాక్ సేనల సమీకరణ ప్రమాదం ఎదుర్కొనేందుకు ప్రభుత్వం చర్యలు

లోక్‌సభలో రక్షణమంత్రి కృష్ణమీనన్ వెల్లడి: ఒప్పందం ఉల్లంఘించిన కరాచీకి అధిక్షేపణ

త్రిపురా ప్రాంతంలో పాకిస్తాన్ సైన్యాలను సమీకరిస్తున్నందున ఆ సరిహద్దు రక్షణ బాధ్యతను సైన్యం స్వీకరించిందని, రక్షణ మంత్రి శ్రీ వి. కృష్ణమీనన్ ఇవాళ లోక్‌సభలో వెల్లడించారు. ఇంకా అక్కడికి సైన్యాలను పంపలేదుకాని, అవసరమైతే పంపుతామని, ఈ లోగా, అస్సాం రైఫిల్ దళాన్ని బలపరుస్తున్నామని ఆయన చెప్పారు.

లోక్‌సభలో శ్రీ ఎస్. సి. వర్మన్ ప్రశ్నకు శ్రీ మీనన్ పై విధంగా సమాధానమిచ్చారు. త్రిపురాసుంచి పాకిస్తానీలు దొంగచాటుగా పాకిస్తాన్‌లో ప్రవేశించకుండా నివారించేందుకు పాకిస్తాన్ సేనలు సమీకరిస్తున్నదా అని అడిగా, పాకిస్తాన్ ఉద్దేశ్యాలేమిటో తెలుసుకోగలగటం కష్టమని మీనన్ అన్నారు. ఆ ప్రాంతంలో ఉభయ ప్రభుత్వాలు కుదుర్చుకున్న ఒప్పందాన్ని పాకిస్తాన్ తృణీకరించడం జరిగింది. ఇందుకు పాకిస్తానుకు అక్షేపణ తెలిపాం. ఇంకా ఇతర చర్యలు తీసుకుంటున్నాం.

త్రిపురలోని కేంద్రపాలిత ప్రభుత్వం గానీ, డిప్యూటీ కమిషనర్ గానీ కలుగజేసుకోలేదా అని ప్రశ్నించగా, కాని ఘర్షణం కూడా పరిస్థితి యథాప్రకారంగానే ఉందని కూడా మీనన్ తెలియజేశారు.

భారతదేశంలో పూర్వపు ఫ్రెంచివలసలైన పాండిచ్చేరి, కరైకాల్, మాహే, యానాంలను భారత ప్రభుత్వానికి అప్పగిస్తూ మే 28 వ తారీఖున దేశాల ఒప్పందం చేసుకున్నాయి. ఇందుకు సంబంధించిన ఒప్పందం పత్రాలను, ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ, భారత్‌లోని ఫ్రెంచి రాయబారి జేకోపాల్ గార్నియర్ ఆగస్టు 16 వ తేదీన పరస్పరం ఇచ్చిపుచ్చుకున్నారు.

తారాపూర్ అణువిద్యుత్కేంద్రం నిర్మాణం అమెరికాకు అప్పగింత

భాభా నచ్చచెప్పినందున పథకం ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 17:

బొంబాయి సమీపంలోని తారాపూర్‌లో అణువిద్యుత్ కర్మాగారాన్ని నెలకొల్పే పనిని అమెరికన్లకే అప్పగించేందుకు భారత ప్రభుత్వం అంగీకరించినట్లు తెలిసింది.

భారత అణుశక్తి సంస్థ డైరెక్టరు డాక్టర్ హోమీ జహంగీర్ భాభా తదితరులు రాజధానికి వచ్చి ప్రధాన మంత్రి, సీనియర్ ఉద్యోగులను కలుసుకొని చర్చలు జరిపారు. ఈ పనిని అమెరికన్లకు అప్పగించినట్లే వుంటే అవసరమైన సాయాలను ఆయన వారికి వివరించినట్లు తెలిసింది. ఇటువంటి కర్మాగారాలపై తరాలకు అధికారం తమకు వుండాలని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ పట్టుబడుతున్నది. అది భారతీయులకి ఇష్టం లేదు. ఆ చిక్కును తప్పించుకోవటానికే డాక్టర్ భాభా అన్నారట.

అమెరికా ఇదివరలో అంతర్జాతీయ సంస్థ ఆధ్వర్యంలో వుండాలనే అన్నది ఇప్పుడిదాకా అమెరికా ఆ వాదానికి కట్టుబడి వుంటూనంటే అప్పుడు భారతీయులు ఈ పనిని ప్రత్యేకించి అంతర్జాతీయ సంస్థ ప్రమేయాన్ని నిరాకరించేయటానికి సిద్ధంగా వున్నదని, కర్మాగార నిర్మాణానికి కావలసిన విదేశీ ద్రవ్యం సమకూర్చేందుకు అప్పు పెట్టటానికి కూడా అది సుముఖంగా వున్నదనీ విశ్వసనీయవర్గాలవారు అన్నారు.

ఈ కర్మాగార నిర్మాణం సందర్భంలో భారత అణుశక్తి సంస్థ కొందరు పరిచయం చేసింది. ఒక అమెరికన్ సంస్థ పెట్టిన కొండరు అన్నట్టయితే తక్కువగా వుంది. ఆ సంస్థకు ఆర్థిక సహాయం చేయటానికి అమెరికా ప్రభుత్వం కూడా సంసిద్ధత తెల్పింది.

భారత అణుశక్తి సంస్థకు చెందిన సీనియర్ ఉద్యోగుల బృందం ఒకటి ఇటీవల అమెరికా, ఫ్రాన్సు వెళ్ళి ఈ కర్మాగార నిర్మాణం గురించి సమాలోచనలు జరిపి వచ్చింది.

ఇటువంటి విషయంలో అంతర్జాతీయ సంస్థ ఆధ్వర్యం వుండటం, బడ్జెటుకాలం వ్యయం సహేతుకానికి విరుద్ధమని భారతదేశం భావిస్తున్నది.

నిర్ణయం జరగలేదని మంత్రి వెల్లడి

లోక్‌సభలో విన్న విదేశాంగ వ్యవహారాల ఉపమంత్రి దినేష్ సింగ్ ఈ విషయమై వచ్చిన ఒక ప్రశ్నకు ప్రత్యుత్తరంగా తారాపుర వంగరులో తెలిపారు. తారాపూర్‌లో ఒక సమగ్రమైన అణువిద్యుత్ కర్మాగారాన్ని నెలకొల్పటానికి ప్రపంచం అంతటినుంచీ కొందరు ఆహ్వానించాము. 1961 ఆగస్టు 31 వ తేదీ గడువు పూర్తయేటప్పుడు అవి అమెరికా నుంచి 3, బ్రిటన్ నుంచి 2, కెనడానుంచి 1, ఫ్రాన్సు 1 నుంచి మొత్తం 7 కొండరు వచ్చాయి. వాటిని పరిశీలించటం పూర్తి అయింది. కాని దీనిని ఖరారు చేయవలసి వుంది. ఇంకా నిర్ణయించవలసి వుంది.

ఈలోగా కర్మాగారం నెలకొల్పదలచిన చోట స్థలసేకరణ తొడ్డు చేయటం వీరికి విద్యుచ్ఛక్తి సరఫరాకు కలసిన ఏర్పాట్లు తక్కిన కార్యాలయాల నిర్మాణం వగైరా పనులు వేగవంతం కావడానికి కర్మాగారంలో పనిచేసేవారు నివసించేందుకు ఒక కాలనీ పట్టాన్ని నిర్మించే ప్రయత్నం కూడా వుంది.

న్యూఢిల్లీ, ఆగస్టు 16 కాంగ్రెసు మహిళా కార్యకర్తల సదస్సు పేరు పెట్టి బరిలో ఇక్కడి ఆల్ ఇండియా కాంగ్రెస్ సంఘం మహిళావిభాగం వారు ఏర్పాటు చేయిస్తున్నారు. రేపు తేదీనుంచి రెండు రోజులపాటు ఇది జరుగుతుంది. మహిళా విభాగంవారు రూపొందించిన కార్యక్రమం పరిశీలించి సూచిత కార్యక్రమం రూపొందిస్తారు.

తంతి తపాలాశాఖ కార్యక్రమాలు

ఋణం కోసం ప్రపంచ బ్యాంకు వద్దకు ప్రతినిధివర్గం

న్యూఢిల్లీ, ఆగస్టు 16 తంతి తపాలాశాఖ తృతీయ ప్రణాళిక కార్యక్రమం విషయంలో ప్రపంచ బ్యాంకు ఋణం పొందేందుకు గాను సంప్రతింపులు జరిపేందుకు తంతి తపాలాశాఖ అధ్యక్షుడు శ్రీ పంజప్పగారి కృష్ణమాచారి ఒక ప్రతినిధి బృందం ఇవాళ వాషింగ్టన్ బయలుదేరుతోంది. ఈ బృందంలో వీ ఎం అగర్వాల్ శ్రీ జగదీశ్ ప్రసాదులు ఉన్నారు.

తృతీయ ప్రణాళికలో తంతి తపాలాశాఖ కార్యక్రమాలకు మొత్తం 77 కోట్ల రూపాయల వ్యయాన్ని అంచనా వేశారు. రైలుమార్గాల విద్యుదీకరణ పరిధిలోనూ ఇదే విధంగా చేయవలసిన తంతిమార్గాలకు 11 కోటు ఖర్చౌతుంది.

లండన్, ఆగస్టు 16 మాస్కోలోని అమెరికన్ మేగజైన్ న్యూస్‌వీక్ ప్రతినిధి రష్యాగడ్డ బహిష్కరించినట్టు రష్యావార్తా సంస్థ 'టాస్' నేడు జల్లడి చేసింది.

ఈ పత్రికా ప్రతినిధి పేరు జేమ్స్ యస్. కాహాన్. వారు రష్యాలో విదేశ పత్రికా ప్రతినిధుల ప్రవర్తనా ప్రమాణాలను అతిక్రమించారని రష్యా పరించి అనుచితమైన వార్తలు పంపారని టాస్ తెల్పింది.

ఢిల్లీలో బాంబు ప్రేలుళ్ళు కారకులు

ఏడుగురి అరెస్టు: మేజిస్ట్రేటు విచారణ

న్యూఢిల్లీ, ఆగస్టు 16: నిండుగుండు పాపాను పట్టి నిషిద్ధంగా తయారు చేస్తున్న కొంతమంది వ్యక్తులను ఢిల్లీ పోలీసులు అరెస్టుచేశారని దేశీయాంగ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు లోక్‌సభలో తెలియజేశారు.

ఆగస్టు 14: రాత్రి జరిగిన ఒక ప్రేలుడు సంఘటనవల్ల, పరుసజాబితుల తిన్న ఇటువంటి సంఘటనలకు కారకులెవరో, అసలు ఏ వుద్దేశ్యంతో అందుకు పూనుకుంటున్నారో తెలుసుకునేందుకు కొంత అవకాశ మేర్పడిందని శ్రీ శాస్త్రి తెలియజేశారు.

కేంద్ర పదర్థాలతో ఏడుగురు వ్యక్తులను అరెస్టు చేశారని, వారిలో ముగురిని లాంఛనప్రాయంగా నిర్బంధంలోకి తీసుకున్నారని, వారి ఇళ్ళనుకూడా సోదా చేశారని మంత్రి వెల్లడించారు.

కొంతమంది మతవాదులు, ప్రభుత్వ వ్యతిరేక శక్తులు ఈ సంఘటనలకు కారకులయి వుండవచ్చునని శ్రీ శాస్త్రి తెలియజేశారు.

గతరాత్రి ఫిరోజ్‌షాబాద్ జాడీచేతి పట్టుకున్న ఏడుగురిలో ముగ్గుర్ని మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు. 14 రోజులపాటు వారిని నిర్బంధంలో వుంచవలసిందిగా మేజిస్ట్రేట్ ఆదేశించారు. వర్యాత్ర కొనసాగుతోంది.

పశ్చిమ ఇరియన్ మరో కాంగో కాబోదు

డాక్టర్ సుకర్నో హామీ

జకార్తా, ఆగస్టు 17:

పశ్చిమ ఇరియన్ ఇండోనేషియాలో లీనమైనప్పుడు అక్కడ కాంగోలో ఏర్పడిన పరిస్థితి ఎన్నటికీ ఏర్పడదని అధ్యక్షుడు సుకర్నో నేడు విశదంచేశారు.

ఇండోనేషియా స్వాతంత్ర్య ప్రకటన దినపు వారి జోత్సవం సందర్భంలో ప్రసంగిస్తూ డాక్టర్ సుకర్నో ఈ విషయమై ఇంకా ఇట్లా అన్నారు. పశ్చిమ ఇరియన్ అంతటా శాంతి భద్రతలను కాపాడటానికి తగినబలం, బలగం మోహరించి వుంటి కాబట్టి ఇరియన్ మా చేతుల్లోకి వచ్చినప్పుడు కాంగోలోవలె అశాంతి రగిలి ఏర్పడుతుందేమోనే భయం ప్రపంచరాజ్యాలు పెట్టుకోవక్కరలేదు. ఇరియన్‌లో వుండిపోయే డచ్చివారెవరైనా హానికర చర్యలకు దిగితే వారిని అణచివేయటానికి మేము సిద్ధంగా వున్నాము.

ఈ వార్షికోత్సవం సందర్భంలో ప్రజలు భారతీయులు తెలుపుతూ భారతదేశాధ్యక్షుడి, ప్రధాని తదితర దేశాల అధిపతులూ, రాయబారులూ అనేకమంది డాక్టర్ సుకర్నోకు సందేశాలు పంపారు.

సమితి హామీలో రక్షణకి మలయా సేనలు

పశ్చిమ ఇరియన్ ఇండోనేషియాలో లీనం కావటానికి ముందు సమితి పరిపాలనలో వుండే కాలంలో అక్కడ శాంతి భద్రతలు రక్షించటానికి మలయా సేన పంపబడ వచ్చునని తెలిసింది.

అక్కడికి కావలసిన వెయ్యిమంది సైనికులూ మలయాసుంచే వస్తారు. చేందుకు సమితి కార్యదర్శి శ్రీ థాంట్ ఆల్ చిత్తగ్రహణ, ఇదు త్వరలో కే మలయా ప్రభుత్వానికి ఈ విషయమై వ్రాయగలరని తెలుపుతోంది.

శుభవార్త

1962 ఆగస్టు 17 వ తేదీన

చీరల శాఖ

ప్రారంభించితిమని ఎల్సన్స్‌వారు తెలియపరుచు సంతోషిస్తున్నారు

మిక్కిలి నాణ్యమైన చీరలు — న్యాయమైన ధరలకు— పరిక్రొత్త నాణ్యమైన పరకు పరిమితమైన సొమ్ము తల వారికి కూడా అందుబాటులో గలవు — మా చీరల శాలలో మీకు కావలసిన ప్రతి రకము లభించగలదు.



ఎల్సన్స్

195, మౌంట్ రోడ్, మద్రాసు-2 ఫోన్. 85340

మొత్తం 342 అణుబాంబుల పరీక్ష. రోజుకు 3 హిరోషిమా బాంబులశక్తికి సమానం

లండన్, ఆగస్టు 16 ప్రపంచంలోని అగ్రరాజ్య పాటవ పరీక్షల ప్రేలుడుశక్తి ఇప్పటికి గత 17 సంవత్సరాలలోనూ రోజుకు మూడు చొప్పున హిరోషిమాపై ప్రయోగించిన రకం అణుబాంబులను ప్రేల్చినదానికి సమానం అని బ్రిటన్ వార పత్రిక 'టిప్ న్యూస్' ప్రకటించింది.

ఇంతవరకూ ప్రపంచానికి తెలిసి అమెరికా, రష్యా, బ్రిటన్, ఫ్రాన్సులు 842 అగ్రరాజ్య పరీక్షలు జరిపాయని, ఇందులో మొదటిది 1945 జూలై 16 వ న్యూమెక్సికోలో జరిగిందని, వీటన్నింటి శక్తి తక్కువలో తక్కువ 8F5 మెగాటన్నులు అంటుందనీ అంటే ఇది 8500 లక్షల టన్నుల టి ఎన్ టి కి సమానమైన ప్రేలుడుశక్తి అని ఈ పత్రిక వివరించింది. ఇంతవరకూ యుద్ధ కాలంలోనూ, శాంతి కాలంలోనూ జరిపిన ప్రేల్చిన పంగుగుండు పొడుగు ప్రేలుడు శక్తి అంతా కలిపితే ఇంతే వుండవచ్చు అని ఈ వ్యాసం వివరించింది.

ఈ ప్రేలుడు శక్తి 17750 హిరోషిమాపై ప్రయోగించిన బాంబులకు సమానం అంటే కనీసపక్షం పంతొమ్మిదిలక్షలు హిరోషిమా నాగసాకులపై ప్రయోగించిన రకం బాంబులు ప్రతి రోజూ మూడేసి ప్రయోగించిన దానికి సమానం అని ఈ పత్రిక వివరించింది.

ది చోడవరం కో-ఆపరేటివ్ అగ్రికల్చరల్ అండ్ ఇండస్ట్రియల్ సొసైటీ లిమిటెడ్ నెం. బి. 1109 రు

(చోడవరం సహకార పంచదార ఫేక్టరీ)

గోవాడ, (చోడవరం తాలూకా) విశాఖపట్నం జిల్లా

ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా విశాఖపట్నంజిల్లా, చోడవరంతాలూకా, గోవాడ గ్రామంలో సహకార పద్ధతిని ఏర్పాటుచేయ నుద్దేశింపబడిన పంచదార ఫేక్టరీ నిర్మాణము పూర్తికాబడి, ప్రస్తుతము, 1962 నవంబరు మాసాంతములో ప్రారంభమగు చెఱకుపంట సీజనులో పంచదార తయారుచేయుటకు సిద్ధముగా యున్నది సభ్యులవద్దనుండి తీసుకొనవలసిన అగ్రిమెంటు ఫారములు మొదలగునవి త్వరలో తయారుచేయబడి, సభ్యుల వద్దనుండి వ్రాయించుకొనబడును గనుక, సభ్యులెల్లరు ఫేక్టరీకి చెఱకు సప్లయి చేయుటకు సిద్ధముగా వుండవలసినదిగా కోరడమయినది ఇంకను కొద్ది షేర్లే వున్నవి గనుక షేర్లు కావలసినవారు త్వరలో తీసుకోవలయునని తెలుపడమైనది

గోవాడ,
తేది 9-8-62

జనరల్ మేనేజరు

పాలెస్ (మద్రాస్) ఫోన్ 88310
రాజకుమారి థియేటర్ యజమానులు
పాండీ బజార్ - టి నగర్.
రోజూ మ॥ 3, సా. 6-15, రా. 8-30 కి (అందరికీ)
ఎనిమిదవ వారం ఘనంగా దెబ్బ!
'ఈ యేడాది చేటిచిత్రం' అని ప్రపంచ విమర్శకులచేతనుండి అభినందింపబడిన చిత్రం
కొంపాయి, కలకత్తా, న్యూఢిల్లీ, అహమదాబాద్ నందు లక్షలాది ధనము గడించి, రికార్డులు బద్దలుకొట్టింది! మీరు ఇట్టి ఉద్రిక్త, సంగతులన్నట్లు ఉత్కంఠాన్ని మరి చిత్రంలోను చూడలేరు
'నవరోన్ ఫిరంగులు'
(కలర్ & సినిమాస్కోపు)
(రెగెరీ పెక్ — డేవిడ్ నివెన్
అడ్వాన్సు బుకింగ్, కడపటి ఆట తర్వాత బస్సుల వసతి గలదు

వేలము ప్రకటన

శ్రీ శ్రీశైల దేవస్థానము కాలూకు శ్రీశైలములో యంత్రాలతో కేవలపాదము క్యాంటీను ప్రయోగాలుగా పడుపుకొనుటకు 1372 వ ఫసలీకి పది మాసములకు 1-9-62 తేదీనుండి 30-6-63 తేదీ వరకు పడుపుకొను హక్కును దేవస్థానము ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారికి 27-8-62 వ మధ్యాహ్నము మూడు గంటలకు బహిరంగ వేలము చేయబడును. క్యాంటీనుకు సంబంధించిన దేవస్థానము వారి కట్టడాలు యిందు విద్యుద్దీపాలు అందులో యంత్రాలు, కుర్చీలు, బల్లలతో కూడి (పాత్రి పాత్రలు వగయిరా తప్ప) వేలము చేయబడును

వేలము షరతులు మరియు ఇతర వివరములు కావలసియుండిన ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ త్రిమురాంబ మల్లికార్జున స్వామి దేవస్థానము, శ్రీ శైలము, కర్నూలు జిల్లా అని వ్రాసికొని స్వయముగా వచ్చిగాని తెలుసుకొనవచ్చును

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
శ్రీశైల దేవస్థానము. శ్రీశైలము

ఆగ్నేయ రైల్వే

ఈ రైల్వే సరిహద్దులలో చేపలు పట్టుట, గడ్డికోసుకొనుట మొదలగు హక్కుల వేలము అమ్మకము

(1) రైల్వేస్థలములో గడ్డికోయుటకు (2) రైల్వేస్థలములోగల చెట్లను అండి పండు తీసికొనివోవుటకు (3) ఈ క్రింద ఇవ్వబడిన టెటాఘర్ ఇంజనీరింగు సెక్షన్లలోగల పేపరుమిల్లు మరియు ఇతర రిజర్వాయర్లు మరియు నూతులనుండి తప్ప రైల్వే పరిహద్దులలోగల మట్టి - సంటలనుండి నీరుతీసికొనుటకు మరియు అందులో నే చేపలు పట్టుటకుగల హక్కులు 1-7-62 నుండి 30-6-63 వరకు అప్పజెప్పుటకు వేలము బహిరంగముగా జరుపబడును.

1. డోయ్‌కల్లు నుండి రాయ్‌ఘడ (2) రాయ్‌ఘడనుండి పార్వతీపురం. అనిపెంటు ఇంజనీరు, రాయ్‌ఘడ వారి ఆఫీసులో 23-8-62 తేదీన వేలము చేయబడును

గమనిక పై వివరించిన సెక్షనులలో పేపరు యార్డులు మినహాయింపబడును

షరతులు (బి) వేలములో జయము కొందిన అపామి వేలము ముగిసిన వెంటనే వేలముపాడిన సొమ్ములో 25% డిపాజిట్టుగా కట్టవలెను. వేలము అంగీకారపు ఉత్తర్వులందిన ఏడు దినములలో కొనివచ్చిన అంతసొమ్ము క్రింద యిచ్చినవిధముగా సెక్యూరిటీ డిపాజిట్టు మరియు పార్టీచే వ్రాసి ఇవ్వవలసిన క్రాంతంపకు స్టాంపు, ఫారము కట్టనిచో డిపాజిట్టు నష్టపోవడమేగాక లేనిచో యీ సొమ్ము సెక్యూరిటీ డిపాజిట్టులో ముగా గుర్తింపబడును

బి) ఎక్కువ పాటజూచిచే పూర్తి సొమ్ము ఎట్టి పరిస్థితులలో నైనను తమ హక్కులను పొందకముందు చెల్లించవలెను

సి) రైల్వేవారు వేలమువిలువను లేక పాటపాటారంభపు మొత్తమును రిజర్వు చేసికొనియున్నారు ఈ మొత్తము గతి మూడు సంవత్సరముల పాటమొత్తము కురా సరిగా కంటె తక్కువ వుండరాదు.

సెక్యూరిటీ డిపాజిటు ఏ) గడ్డికోసి తీసికొనిపోవుటకు మరియు పండ్లు ఏరుటకు రైసెన్సు రుసుము. వేలము పాటలో 10% ఇది పాటా 1-టేలోనిని అయిటమ్ 1 & 2 నకు వేరువేరుగా వుండును రైసెన్సు ఒక సంవత్సరమునకు మాత్రమే యివ్వబడును (2) చేపలుపట్టుకొను అధికారమునకు రైసెన్సు వేలము పాటలో 10% ఈ రైసెన్సుకూడా ఒకసంవత్సరమునకు మాత్రమే యివ్వబడును. డిస్ట్రిక్ ఇంజనీరు/టిటిలాఘర్

జయరాజ్ (సైదాపేట) ఫోను 87190
19-8-62 ఆదివారం ॥10 గంటలకు
'భూకైలాస్' (తెలుగు)
రామారావు, జమున, నాగేశ్వరరావు, రంగారావు
ప్రస్తుత సినిమా: "పాశమలర్"
2-వ వారము రోజూ 3 ఆటలు

100% పిరుపొరపి
టార్పాలినులు
కాన్‌వాస్ & కవర్లు
చిల్లరవాణి, టోకుగాను
వివరములకు
Ganga Dattji & Co,
TALPATRIWALA,
34/36 D'Souza Street
BOMBAY 3
ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయండి.

కావలెను

30 ఆడుగులు అంతకు పైన పొడవు, 8 ఆడుగులు అంతకు పైన వ్యాసంగల పొగలంకాపైర్ బాయిలర్ కావలెను బాయిలర్ పనిచేయకుండుటకు పూర్వం బాయిలర్ ఇన్‌స్పెక్టర్ వారికి ఆమోదించియున్న సర్టిఫికేట్ రెడీగా అయి వదియు ప్రస్తుతం అది పనిచేయకుండ ఉంచుటకుగల కారణములన్నవి, ఇప్పుడు యీ బాయిలర్ వున్నచోటు, దానికి కావలసిన ధరవివరిస్తూ, కాస్త నెంబరు 2243, C/o ఆంధ్రపత్రిక, మద్రాసు-1 వ్రాయగోరడమైనది.

మరకత ఉగళాలాంపుల్వారి
అరుణ
స్త్రీల ఆరోగ్యపాలాగ్యానికు
ఆయుర్వేదాశ్రమం
ప్రతిష్ఠ మద్రాసు-17

మద్రాసు హ్యాల్‌కాలెన్ కోర్టు
వాదా నెం 2778/62
వాది ఏ. వి జానకిరామన్
ప్రతివాది కొంపల సిద్ధరాయయ్య చెట్టి, కేతవ్యాపారం, మాదరపాకం, పాస్పోర్టు తాళాలు
పైన తెలిపిన ప్రతివాదికి నూటఅమ్మి నందున వాదిపక్షమున 683/-ను వసూలు చేయదలచి పిటిషనువా2-వ జడ్జిపడుట తేదీ29-8-62 ఉ॥11గం॥కు వాయిదా వేయబడినది. అప్పుడు ప్రతివాది హాజరు కానిచో పరోక్షమున తీర్మానమగును
కె ఎం. శాస్త్రి, వాది వక్కీలు

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

రైల్వే డిపార్టుమెంటు వారిచే పడుపబడుచున్న రిఫ్రెషుమెంటు రూములు డివైడింగ్ కొరకు -1-10-1962 వ తేదీనుండి 6 నెలలకాలము వంటపెయ్యి (అగ్‌మార్కు ఆయిల్ నుండి) వస్తుయి చేయుటకై వేలువేసిన టెండర్లను చీఫ్ కమర్షియల్ మానేజరు టెండరు (కోటేషన్) కు, దక్షిణ రైల్వే, మద్రాసు-3, వారి చే కోరబడుచున్నవి. రైల్వే రిఫ్రెషుమెంటు గోడౌన్, రాయపురం, మద్రాసు-13 వద్ద యీ పెయ్యి స్వంత ఖర్చులతో డెలివరీ చేయవలెను

టెండరు ఫారము ఒకటికి రు 5/- వంతున పుచ్చుకొని ఫారములు అమ్మబడును ఆఖరు తేదీ 28-8-1962 మ॥ 3 గంటలవరకు

ఎర్నెస్టు సొమ్ము రు 500 చెల్లించుటకు ఆఖరు తేదీ 31-8-1962 మ॥ 3 గంటల వరకు

టెండరు తెరచు తేదీ 5-9-1962 మ॥ 3 గం॥ వరకు.

టెండరు ఫారములు ఖరీదు, ఎర్నెస్టు సొమ్ము క్రింద చేసే చెల్లింపులు రొఖముగా లేక మనియార్డరుద్వారా మాత్రమే చీఫ్ క్యాషియర్, దక్షిణ రైల్వే, మద్రాసు-3 వారికి పంపవలెను. టెండరు ఫారములు ఇతరులకు మార్చకూడదు వాటి ఖరీదు సొమ్ము తిరిగి ఇవ్వబడదు

చీఫ్ కమర్షియల్ మానేజరు టెండరు
మద్రాసు-3 || 13-8-62

జర్మన్ ఎకడమిక్ ఎక్స్‌ఛేంజ్ సర్వీస్
స్కాలర్‌షిప్పులు 1963-64
దరఖాస్తులు పశ్చిమ జర్మనీలో ఉన్నత స్థాయిని పనిచేయడానికి/పరిశోధన జరపడానికి ఆర్థిక శాస్త్రము (2), గణిత శాస్త్రము (2), వేదాంత శాస్త్రము (2), ఫిజికల్ ఎడ్యుకేషన్ (4) లలో మొత్తం పది స్కాలర్‌షిప్పుల నివ్వడానికి దరఖాస్తులు కోరబడుచున్నవి
కాలపరిమితి మ్యూనిక్‌లోని గెథే ఇన్‌స్టిట్యూట్‌లో భాషాభ్యాసం—వారాలుగు వేలు, జర్మన్ కుటుంబమంతో కలిసిమసకాం—ఒకవేలు, (క్రమబద్ధముగా పనిచేయడం/పరిశోధన ఒకసంవత్సరం వరకు (ఎ) అభ్యర్థి పోషణకై ఎంపెన్సు నెలకి డి ఎమ్ 350 (సుమారు 415 రూపాయలు), (బి) కోర్సు ప్రారంభం కావడానికిముందు బదువేలకే ఎంపెన్సు నెలకు ఒకటికి డి.ఎమ్ 100 (సి) విద్యాబోధనకు రుసుము వసూలుచేయరు, (డి) ప్రత్యేక ఆరోగ్య భీమా పథకాయం (ఇ) బయలుదేరే పీడ రేవునుండి తిరిగివచ్చి జర్మనీలో చదువుకొనవలసిన ప్రదేశానికి, తిరిగి రావడానికి ఉచిత ప్రయాణ సౌకర్యం
అర్హతలు ఫిజికల్ ఎడ్యుకేషన్—ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో మొదటి తరగతి బ్యాచులర్స్ డిగ్రీ లేక మంచి బ్యాచులర్స్ డిగ్రీతో సహా ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో డిప్లొమా, మరియు (ii) ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో రెండు సంవత్సరాల బోధనానుభవం ఇతర విషయాలకు (i) మంచి మార్కులతో డిగ్రీ మరియు (ii) 3 సంవత్సరాల బోధన/పరిశోధనానుభవం ఆఖరు తేదీ దరఖాస్తులు చేరవలసిన ఆఖరు తేదీ 1962 అక్టోబరు 10.
దరఖాస్తు ఫారము, ఇతర వివరాలు తూ॥ క్రింది చిరునామాకు వ్రాసి పొందవచ్చును:
మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్, స్కాలర్‌షిప్స్ డివిజన్,
సెక్షన్ ఎస్‌సిహెచ్ 1, 21, 'ఎ' బ్లాక్,
(సౌత్ బ్లాక్ సమీపమున), న్యూఢిల్లీ.
DA 62/292

జకర్తాలో జరిగే ఆసియా క్రీడాపోటీలలో పాల్గొనడానికి వెడుతున్న భారత వాలీబాల్ బృందం. ఈ బృందం 15-వ మద్రాసు వచ్చింది.

క్రీడారంగం

భారత్-సింగపూర్ ఫుట్‌బాల్ పోటీ "డ్రా"

బెనర్జీ, అప్జల్ ల పతిభ

సింగపూర్, ఆగస్టు 16:

నాల్గవ ఆసియా క్రీడోత్సవంలో పాల్గొనడానికై జకార్తా వెడుతున్న భారత ఫుట్‌బాల్ జట్టుకు, సింగపూర్ టీముకు నే దీక్కడ జరిగిన ఫుట్‌బాల్ పోటీ 2-2 గోలులతో "డ్రా" గా అంతమైనది

ఐదు వేలమంది పోటీని తిలకించారు విరామ సమయానికి భారతీయులు 1-0 గోలుతో ఆధిక్యతనమీంచి వున్నారు

పోటీ ఏమీ రసవత్తరంగా లేదు భారతీయులలో షూటింగ్ పవర్ తగినంత కన్పించలేదు. పి. కె బెనర్జీ (రైట్ ఎక్స్‌ట్రీమ్), అప్జల్ (సెంటర్ ఫార్వర్డ్) చెరి ఒక గోలు చేశారు

భారత గోల్ కీపర్ తింగరాజన్ కొన్ని ఖరాదు గోలులను నివారించాడు

రాష్ట్రాలతో హిందీలో ఉత్తర ప్రత్యుత్తరాలు

కేంద్రశాఖలకు ఆదేశం.

1963-64 లోగా ఏర్పాట్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 16 హిందీని అధికారభాషగా స్వీకరించిన రాష్ట్రాలతో ఉత్తర ప్రత్యుత్తరాలు హిందీలో కూడా జరిపేందుకు వీలుగా 1963-64 ఆఖరులోగా వివిధ కేంద్రశాఖలు తగు ఏర్పాట్లు చేయాలని దేశీయవ్యవహారాల శాఖ నిర్ణయించి ఒక కార్యక్రమం రూపొందించింది

ఈ విషయం సమాచారశాఖ ఉపమంత్రి శ్రీ క్యాంబాబ్ నేడు రాజ్యసభలో శ్రీ నవ బజేసింగ్ కాకా హాల్ కు చెప్పారు

విజయవాడ మున్సిపల్ ఎన్నికలు

కార్యకర్తలకు మంత్రి శ్రీ ఆలపాటి విజ్ఞప్తి

విజయవాడ, ఆగస్టు 14 వ్యక్తిగత విరోధాలను, స్వార్థపరత్వాలను విడవాడి, విజయవాడలో త్వరలో జరుగనున్న పురపాలకసంఘం ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించుటకు కృషిచేయాలని జిల్లాకాంగ్రెస్ సంస్థ మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య నేటి రాత్రి యిక్కడ కాంగ్రెస్ కార్యకర్తలకు హితవు చెప్పారు.

పట్టణంలో 27 వ తేదీన మున్సిపల్ ఎన్నికల జరిపేందుకు ఏర్పాటుచేయబడిన కేంద్రఎన్నికలను కార్యాలయానికి (ప్రారంభోత్సవంచేస్తూ, పట్టణంలో ప్రజలకు కార్యకర్తలను కాంగ్రెస్ మున్సిపల్ కాన్డిడేట్ మాత్రమే మెరుగు పరచగలదని మంత్రి అన్నారు.

విజయవాడ పురపాలక సంఘం ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థుల విజయం, రాష్ట్రంలో యితరచోట్ల జరిగే రాష్ట్రీయ సంస్థల ఎన్నికల్లోకూడా కాంగ్రెస్ విజయానికి దోహదం చేస్తుందని శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య అన్నారు.

అమ్మకము

త్రిగుణపతి కొండిలపైన పాడుపడ్డ కొత్తగా బ్లాకులకు చేరిపట్టుగా మారుచు 40' X 42' ఖాళీస్థలము బావితోగూడ అమ్మబడును. వివరాలకు Chandramani & Co, 117, Armenian St, Madras-1

మద్రాసు, సిటీసివిల్ కోర్టు.

O S No 551/1962

వాది శ్రీ సత్యనారాయణ & కో
ప్రతివాది అల్లం సుబ్బరాయుడు
శ్రీ అల్లం సుబ్బరాయుడు గారికి 11/233, పెద్దచెన్నపిట్టి, కడప రు 2267/-లకు రాబట్టుకొనుటకై వాళ్ళకై వ పైదావా VII-వ ఆర్డరుప్రకారం సిటీ సివిల్ జడ్జి, మద్రాసువారి కోర్టులో 28-8-62 ఉ॥11 గం॥కు విచారణకై వాయిదాకేయబడి యున్నది. ఆ తేదీకి మీరు హాజరుకానిచో మీ పరోక్షమున డిక్రీ యివ్వబడును. టి ఎస్ నాగస్వామి అయ్యర్, బి నటరాజ్, వారు వక్కీళ్లు.

165 నిమిషాలలో 248 పరుగులు

లండన్, ఆగస్టు 16: కేడిక్కడ ఓవల్ లో పాకిస్తాన్ ఇంగ్లండు జట్టులకు (ప్రారంభమైన ఐదవ టెస్ట్ క్రికెట్ పోటీలో పాకిస్తాన్ ఆటగాళ్ళు కొలిన్ కౌడ్రే, కెడిడెన్‌టర్‌లు రెండవ వికెట్ జంటగా 165 నిమిషాలలో 248 పరుగులు గావించడంవల్ల పాయింటులకు వారిజట్టు రెండు వికెట్లకు 406 పరుగులు గావించింది.

పాకిస్తాన్ కెప్టెన్ స్వయాపమిది ఇంగ్లండు మొదటి ఇన్నింగ్స్-రెండువికెట్లకు 406

(మెజార్టీ-57, కౌడ్రే-182, జస్టరీ కొట్టాకేడు-144, బారింగ్టన్

పాకిస్తాన్‌లో భారత్ విజయాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 16: ఇక్కడ హెల్సింకిలో జరిగిన ప్రపంచ యూత్ జకార్తోత్సవంలో భారత్ మూడు స్వర్ణపతకాలు, రెండురజతపతకాలు, ఆరు కాంస్యపతకాలు గెలుచుకొన్నది.

ఎనిమిదిమంది ఈ పుత్సవాలలో పాల్గొన్నారు. స్త్రీల, పురుషులలో పోటీలు నిర్వహించబడినవి.

శ్రీలంక మంత్రి రాజీనామా వదంతి

పత్రికావార్తపై వ్యాఖ్యానానికి మంత్రి నిరాకరణ

కొలంబో, ఆగస్టు 16 శ్రీలంక ఆర్థిక మంత్రి ఫెలిక్స్ డియాస్ బండారనాయకే తమ పదవికి రాజీనామా ఇచ్చివట్లు పత్రికాపత్రిక ఒకటి ప్రచురించింది

కానీ నేడు ఇతర పత్రికలవారు శ్రీ బండారనాయకతో కలుసుకొని ఈ విషయం విచారించగా అది అడగగా, తాను చెప్పేదేమీ లేదనీ, ఆ పత్రికవారికే అడగండనీ ఆయన అన్నారు

శ్రీ బండారనాయకే మధ్యంతర బడ్జెట్టు ప్రవేశపెడుతూ విద్యుత్ రేటును తగ్గించబోతున్నట్లు చెప్పిన చాహు. ఆ తగ్గింపును అమలుచేసే సందర్భంలో మంత్రివర్గంలో అభిప్రాయ భేదాలు కలిగాయనీ, అందువల్ల ఆయన రాజీనామా ఇచ్చారనీ, ఆ పత్రిక ప్రచురించింది

కాని నేటి పరిణామం శ్రీ బండారనాయకే పార్టీ మెంటులో, తాము చెప్పించిన రేటు తగ్గింపుకు మంత్రివర్గంలోని అందరి సంపూర్ణ ఆమోదం వున్నదని చెప్పారు

చమురు రాయల్టి వివాద పరిష్కారం

ఒకటి రెండు వారాల్లో సంభవమని మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 14 1963-64 నాటికి జరానికి కావలసిన (క్రూడ్ ఆయిల్‌లో పరం అడుగులో తియ్యరేయే ఉత్పత్తి సంతే లభించగలదని ప్రభుత్వం ఆశిస్తున్నదని కేంద్ర గనులు ఇంధనశాఖ మంత్రి శ్రీ కె. డి మాలవియా నేడు రాజ్యసభలో వెల్లడించారు.

1963 64 సంవత్సరంలో దేశానికి 8 మిలియన్ టన్నుల (క్రూడ్ ఆయిల్ అవసరమయి యుండగా, 8 80 మిలియన్‌టన్నుల మాత్రమే ఉత్పత్తి అవగలదనిఅంచనా వేశారని తెలియజేశారు

చమురు ఇంధన సంఘం పనిచేస్తున్న విధానంపై జరిగిన రెండుగంటల చర్చలో శ్రీ మాలవియా జోక్యం కలిగించుకుంటూ, కేంద్రం, అస్సామ్ ప్రభుత్వాలమధ్య చమురు రాయల్టీ పై జరుగుతున్న తగాదా ఒకటి రెండు సార్లలో పరిష్కరింపబడవచ్చని చెప్పారు చమురునుంచి ఆదాయాన్ని పెంచుకుంటామంటే కేంద్రం సంతోషంగా అంగీకరిస్తుందని, లాభాలు ఎవరు పొందాలనే ప్రశ్న కాక, అస్సామ్‌లో బాటిని పంచుకుంటామనే అభిలాష కేంద్రానికి వున్నదని శ్రీ మాలవియా తెలిపారు

లెవల్ క్రాసింగ్‌వద్ద గుడ్స్‌బండితో లారీ ఢీ

లారీ డ్రైవరుకు గాయాలు

హైదరాబాదు, ఆగస్టు 15:

కీసరాబాదు, హుస్సేన్ సాగర్ జంక్షన్ మధ్యలో కాపలాలేని లెవల్ క్రాసింగ్ వద్ద ఒక గుండ్సు బండిని లారీ ఢీ కొన్నది లారీ డ్రైవరుకు బలమైన గాయాలు తగిలాయి గుడ్సు బండి డ్రైవరుకు స్వల్పగాయాలు తగిలాయి.

ఈ ప్రమాదం ఫలితంగా గుడ్సు బండిలో ఇంజనుకు ప్రక్క నున్న కెటిల్ పట్టీలు తొలగి పడిపోయింది రైళ్ళ రాకపోకలకు సుమారు గంట వరకు ఆటంకం ఏర్పడింది.

ఖమ్మం జిల్లాలో నాలుగు ప్రాజెక్టుల పైత్యులకు దెబ్బ

భూమిశిస్తు పెంపకం బిల్లు ఫలితం

ఖమ్మం, ఆగస్టు 9 భూమిశిస్తుల పెంపుదల సందర్భంగా ఇటీవల కావలసిన పద్ధతిలో అమోదించబడిన బిల్లు పటాయా జిల్లా రైతాంగంలో కాలసంచలనం కలిగిస్తోంది ఈ జిల్లాలో పరిపాలనకు అక్కరకు వచ్చే కాలువ ప్రాజెక్టులు, పాలేరు, పైలా, చేక్‌పల్లి, సింగభూపాలం, రిజర్వాయర్లు బిల్లు షెడ్యూలు జాబితాలో మొదటి తరగతి జలధారాలుగా చేర్చకపడటం ఆయా ప్రాంతాల రైతులకు మరింత ఆందోళనకారణమైంది.

పాలేరు రిజర్వాయర్ క్రింద సుమారు పన్నెండువేల యకరాలు, పైలా రిజర్వాయరు క్రింద సుమారు పదునాలుగు వేల యకరాలు, చేక్‌పల్లి చెరువుక్రింద నిదు వేలు, సింగభూపాలం క్రింద సుమారు రెండున్నర వేల యకరాల మాగాణి పొగుకోబడుతోంది. ఈ ప్రాజెక్టుల క్రింద శిస్తు రేటు గరిష్ఠపరిమితిని అందుకోగలదన్న భయం అందరినీ ఆవహించింది. పైవాటిలో పాలేరు చేతుపల్లి మినహా మిగతా రెండు ప్రాజెక్టులూ, పంటపన్నులనికి దొనిమిదిమాసాలు పోటివి పన్నులు చేసివి కావు ఒకవేళ చేసినప్పటికీ, రెండవ కాలపు కాలీ మాగాణి నేత్యానికి యీ భూములు అక్కరకు వచ్చేంతి పొరవంతిమైనవి కావు.

ఖమ్మంజిల్లాలో నిర్మాణంలో నూ, ఆయకట్టులోనూ అన్నిటికన్నా పెద్ద ప్రాజెక్టులుగా భావించబడే 'పైలా' జలధారం అంతి దండగమారి ప్రాజెక్టు మరి టి లేదన్నది వ్యవసాయాధికారుల ద్వారా సుస్పష్టం. నిజాం ప్రభుత్వ కాలంలో 1929 ప్రాంతంలో కరవు పనిగా నీ కరించి పూర్తి చేసిన యీ ప్రాజెక్టు నిర్మాణానికి ఖరీ ఆకలిదప్పులు తీరంతి ఏకబ్రహ్మాండంగా కనిపిస్తుంది కాని ఫలితం మాత్రం గిట్టుబాటు కాదని చెప్పవచ్చు ఈ ప్రాజెక్టుకి గ్యారంటీ అయిన నీటిరక్షణ లేదు వర్షంద్వారా పొంగే యేటినీరే జరవ ప్రతి సంవత్సరమూ రిజర్వాయర్ నిండుతుందన్న హామీలేదు మొత్తం 18 ఆడుగులు నీట కొలత వుంటే నిండినట్టు; నిండకట్టు, లేకుంటే నీటికి, స్థాయి నిస్సారానికి కంట్రోలే ఉండదు ప్రతి రెండు మూడుసంవత్సరాలకొకసారైనా తప్పదు రిజర్వాయర్లో అరడుగులపైన నీటిమట్టే కాలువల పొరకం జరుగుతుంది దిగువ క్రింది రైతు దినదినానికి ఉప్పులపాలై క్రుంగిపోవటమే కాని రేపటంటున్న దాఖలాలు దొక్కడాలేవు ఈ సంవత్సరం ఇంతకంటే, రిజర్వాయర్ నీటిమట్టం పన్నెండడుగులకు మించలేదు అదన్నీ ఖర్చయి పోతున్నవి. కాలువలపకే చిహ్నాలు కనిపించటంలేదు యీ నీటిలో యీ జలధారాన్ని మొదట తిరగటిలో పరిశీలించడం, మూలిగే బక్కమీద తాటికాయపడినట్లు వుందంటున్నారు

మార్కెట్ ధరలు

హైదరాబాద్

హైదరాబాద్, ఆగస్టు 17
శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మానగంజ్ హైదరాబాదు.

1	వన్నెబియ్యం	63/80
2	దొడ్డుబియ్యం	51/54
3	అక్కులబియ్యం	56/60
4	నంబరు 19 బియ్యం	54/62
5	కొట్టబియ్యం	46/48
6	నెం 24 బియ్యం	67/68
7	ఎమ్ కె. కె బియ్యం	60/64
8	కుమ్మ బియ్యం	59/60
9	కె 12 బియ్యం	64/65
10	ఢిల్లీ తోగాలు బియ్యం	61 00
11	తెల్ల జొన్నలు	46/54
12	నాటి జొన్నలు	37 50/45
13	ఫస్టు జొన్నలు	40/42
14	నువ్వు	166/180
15	కందులు	58/62
16	ఎర్ర కందులు	55/57
17	పెసలు	45/49
18	మినుములు	78/89
19	అంకలు	
20	శనగలు	50 50/51
21	ఉలవలు	80 75/32
22	బొల్లములు	60/75
23	మిర్చి	170/232
24	చింతపండు	70/110
25	తల్లిగడ్డ	16/21
26	గోధుమలు	65/72
27	ఎర్ర గోధుమలు	47/50
28	కుక్క గోధుమలు	61/62
29	కుమ్మలు	626/6
30	నువ్వులు	110/125
31	ఖారి పలుకు విత్తనాలు	75/86
32	ఖారి నువ్వు పెద్దది	105/109
33	ఆముదాలు	30/63
34	పత్తి గింజలు	38
35	మూలి	14.50
36.	పెద్ద కందినువ్వు	80/84
37	చిన్న కందినువ్వు	76/77
38	పెసలనువ్వు	115/120
39	తగిన నువ్వు	66/68
40	నీర తగిన నువ్వు	54/61
41	మినువ్వు	66/75
42	అంక నువ్వు	52/55
43	ధనియాలు	57/62
44.	జీలకర్ర	

ఒంగోలు మార్కెట్

హైదరాబాద్, ఆగస్టు 17: కమ్రాల రామలింగారావులుగారి నందయ్య వెండి బంగారం వర్తకులు, సిద్ధియాంబజార్, హైదరాబాదు, ఫోన్ నంబరు 4890

1 బంగారం	125 00
2. ఆభరణ చీరువు	125 25
3 నవరత్నం	98.00
4 వెండి 100 తులాలు	215 00
5. వెండి చిల్లర తులాలు	2.19

మద్రాసు

మద్రాసు, ఆగస్టు 17:

నవరత్నం (8 గ్రాములు)	రు. 99 00
మైసూరు బంగారం (10 గ్రాములు)	రు. 128 75
మూసా బంగారం (10 గ్రాములు)	రు. 126 75
వెండి దిమ్మలు రెడ్డి (1 కిలో గ్రాం)	రు. 219 00
వెండి చిల్లర ధర 10 గ్రాములు	రు. 2.25

చేరుశెనగ నూనె

మద్రాసు గిడ్డంగిపద్ద చిల్లరగా ఎక్స్ పెల్లర్ 3 యస్ యం ఎ. రెడి రు. 191 00
326 80 కిలోగ్రాము
తిరువన్నూరు రు. 160 00
(80 కిలోగ్రాము)
వేరుశెనగకాయలు (మేలుకంపంట్లు) మేమినంట 77—00 రు. 1—00
(16 5 కిలోగ్రాము)
క్రూడ్ యం. యస్. రు. 49—00
ఆరోవ్ రు. 48—00
రా రు. 48—00

చక్కెర

100 కి. గ్రాములు బస్తా రు.
పాకి 110—56 రు. 111-00

న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్కు, ఆగస్టు 10: అక్టోబరు వాయిదాధరలు తూచెం ఇలా వున్నవి:

ప్రారంభం ధర	33 85
ముగింపు ధర	33 85

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ: 7; మ: 1-50, సా: 7
ఆంగ్లంలో వార్తలు: ఉ: 8. మ: 1-30 సా: 6: రా: 9]

ఆదివారం, ఆగస్టు 19

హైదరాబాదు (ఎ)

(405 4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత 6-35 భక్తి రంజని (విజయవాడనుండి రిలే) 6-55 కార్యక్రమ వివరణ 7-15 సంగీత శిక్షణ 7-30 అమరవాణి సంస్కృతి కార్యక్రమం 7-45 శ్యామరాజ కృతి సమూహగానం 8-15 హిం. పా 8-30 పాలపిల్ల పిల్లల కార్యక్రమము
మ॥ 12-30 వరయోలిన్ యుగళం 1 శ్రీమ్మలంగర్ 1 30 లలిత సంగీతం ఎం సి నరసరాజు బాతాపరణ మూదన.
8 రేడియో సంగీత (శబ్దచిత్రం హైదరాబాద్ నుండి రిలే) 8 వాతావరణ మూదన
రా॥ 8 హిందీ (ప్రసారాలు 8-05 హిం. పా 8-15 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7 80 కల్పలతి (కోలాటం పాటలు 8 హోటలు వెంకటేశ్వరు గారిచే 9 15 లలిత సంగీతము ఎం సి. నరసరాజు 9-30 (ఢిల్లీ రిలే) 9.45 ఆంగ్ల పాఠం 10-15 ప్రార్థన 10-30 ప్రసార సమాప్తి

మద్రాస్ (ఎ)

(416,7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళ గానం 6-50 తుది ప్పాదిలో కళ 7-00 వాద్యగోష్ఠి 7-10 నేటి కార్యక్రమ వివరణ 7-15 త పా 7 80 ఎమ్ ఎస్ సదాశివం 8-00 మధుర గీతం 8-15 తిరుచ్చిరిలే
మ॥ 12-30 కీర్తనల 1 00 హిందూస్థానీ సంగీతం 1-30 నాదమంజరి 1 40 హిం పా 1-50 గీతమంజరి 2 00 త వా. 2-10 నోటుపాట్యం, కాలిపెట్ సోలయి విద్వాంసులు 2 30 కాన్సర్టు ఘటకాలు 3 00 మంజరి తమిళ కాలేజి 4-00 వాతావరణ మూదన.
రా॥ 5-30 ఎమ్ బాలము (ఉపన్యాసం 6-05 ప్రాంతీయ శ్రేయిదికళ 6-15 గ్రామస్థులకు (తిరుచ్చినుండి రిలే) 7-15 7-30 కి హరిహరా అయ్యరి 8 00 విమలా కృష్ణ మూర్తి 8 30 టి ఆర్ పాప బయోలిన్ 9-00 కె ఎమ్. గోవిందరాజులు 9-30 తిమిళ సంగీతం 8 0 ఎంపిలో 9 15 ఎమిళ 9 30 (ఢిల్లీ నుండిరిలే) 9-45 హిందీ సంగీతం 10-30 ప్రసారసమాప్తి.

కార్యక్రమము 7 30 ఎంపిలో 9-15 కాలక్షేపం పరిశోధాంతి ప్రసంగం 9-30 ఎంపిలో 10-30 ప్రసార సమాప్తి

విజయవాడ

(857 1 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-35 భక్తి రంజని 6-55 ప్రసార తరంగిణి 7-15 సంగీత శిక్షణ 7-30 అమరవాణి సంస్కృతి కార్యక్రమం 7-45 శ్యామరాజ కృతి సమూహగానం 8-15 హిం. పా 8-30 పాలపిల్ల కార్యక్రమము
మ॥ 12-30 వరయోలిన్ యుగళం 1 శ్రీమ్మలంగర్ 1 30 లలిత సంగీతం ఎం సి నరసరాజు బాతాపరణ మూదన.
రా॥ 6 హిందీ ప్రసారాలు 6-05 హిం. పా 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7 80 కల్పలతి (కోలాటం పాటలు 8 హోటలు వెంకటేశ్వరు గారిచే 9 15 లలిత సంగీతము ఎం సి. నరసరాజు 9-30 (ఢిల్లీ రిలే) 9.45 ఆంగ్ల పాఠం 10-15 ప్రార్థన 10-30 ప్రసార సమాప్తి

మద్రాస

అవుట్ పేషెంట్లకు అదనపు వసతులు

మంత్రి శ్రీ శివరామప్రసాద్ వివరణ: కాకినాడలో కొత్త బ్లాకు నిర్మాణం

(స్వకీయ విలేఖరి)

కాకినాడ, ఆగస్టు 15 "ఇరుకైనదనుంచివచ్చి, హాస్పిటల్సులో మంగు తీసుకొని, చికిత్స పొందుతున్నవారికి, దుడుపాయాలు కలుగకుండేందుకు, గంటల తరబడి నిరీక్షించకుండా త్వరితగతిగా, ఆధిక సంఖ్యాక రోగులు చికిత్స పొందటానికి, హాస్పిటల్సులో, "అవుట్ పేషెంట్" శాఖలకు పెంచటము వాటా అవసరం ఇంకుకు, అదనపు సిబ్బందిని, అదనపు వ్యయాన్ని ప్రభుత్వం మంజూరుచేసి అలా చేయవలసి ఉంది' అంటూ, వైద్యశాఖా మంత్రి శ్రీ శివరామప్రసాద్, విస్తృత పాయంకాలం, జనరల్ హాస్పిటలు ఆవరణలో, నూతన "అవుట్ పేషెంటు బ్లాక్" భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేస్తూ, చెప్పారు. ఈ భవన నిర్మాణానికి, 25 లక్షల రూపాయల వ్యయాన్ని, ప్రభుత్వం మంజూరు చేసింది

కాకినాడ, ప్రముఖ, చికిత్సా కేంద్రంగా, రూపొందినదనీ, మంత్రి శ్రీ శివరామప్రసాద్, తమ ఆశాభావాన్ని వ్యక్తపరిచారు అంతేకాకుండా, ఆయన రంగరాయ మెడికల్ కాలేజీని సందర్శించారు మెడికల్ కాలేజీ డైరక్టరు, డాక్టర్ యం వి కృష్ణారావు, ప్రొఫెసర్లు అధ్యాపకులూ, విద్యార్థులూ పాల్గొనగా డైరక్టర్ - డాక్టర్ వి వి వెంకటరావు, మంత్రికి సందర్శన వివరణ చేశారు

జనరల్ హాస్పిటలు వద్ద జరిగిన శంఖుస్థాపనోత్సవానికి, ప్రముఖులు హాజరైనారు ఇదొక్కటే కాకుండా మండలి వెంకటకృష్ణారావు, ఎం.ఎల్.సి. ఆదిత్యరావు, కలెక్టరు శ్రీ ఎం. ఎస్. సంజీవరావు, మున్సిపల్ చైర్మన్ శ్రీ పి. వి. రాజారావు, మున్సిపల్ కమిషనర్ శ్రీ ఎం. ఎస్. సుబ్బారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీ ఎం. ఎస్. సుబ్బారావు, మున్సిపల్ కౌన్సిలర

రోజు పంచాంగం

శ్రీశుభకృత్సంవత్సరం శ్రావణ శుక్ల తదియ 1962 సం॥ ఆగస్టు 18 శనివారం శుక్ల తదియ సా 3 29, పూర్వాభాద్ర ఉ 8 33, వర్జ్యం సా 5-9 ల 6 35 తు

శుభ: పరిధి ఆగస్టు 19 ఆదివారం ఉ॥ పరిధి సా 12-14; ఉత్తరాభాద్ర ఉ॥ 6-3, రేపటి రా 3-48, వర్జ్యం సా 4-55 ల 6-22 తు

ఆంధ్రపత్రిక

ఒకటేయని యొవరించిన
నకతకక యుపదేయము తన కుపకంబున కను కా
కొలంకు పని పేయుపదికి
పకాయుఉము పరమపకృపకముల శ్రీధర్
(మహాభారతము)

శ్రీశుభకృత్సంవత్సరం శ్రావణ శుక్ల తదియ
శనివారం

పశ్చిమఇరియన్ సమస్యా పరిష్కారం

పదమూడు ఏళ్ళకు ఇప్పటికి పశ్చిమఇరియన్ సమస్య పరిష్కారమైంది. ఇందుకు సమితి కార్యదర్శి శ్రీ థాంట్‌ను, అమెరికా రాజకీయవేత్త శ్రీఎల్స్‌వర్త్ బంకర్‌ను ముఖ్యంగా అభినందించవలసివుంది. ఇక ఇండోనీషియా, నెథర్‌లాండ్సులలో, ఇండోనీషియా ఎప్పుడూ ఈ సమస్యను శాంతియుతంగా పరిష్కారం చేసుకోడానికి సంసిద్ధతను ప్రకటిస్తూనేవున్నా, నెథర్‌లాండ్సుమాత్రం, పశ్చిమ ఇరియన్‌లో పాపువాన్‌ల సంరక్షణ, అభివృద్ధి అంతా తన బాధ్యత అయినట్లు ఈతగాదాను పెంచుతూవచ్చింది. అట్లా కానిపక్షంలో ఈతగాదా ఎప్పుడో పరిష్కారమై, ఇండోనీషియా ఏకీకరణకు ఎప్పుడో జాటతీసి వుండవలసింది కాని పాపువాన్‌ల సంరక్షణ తనవల్ల పోగదన్న విషయం గ్రహించడానికి నెథర్‌లాండ్సుకు ముఖ్యంగా ఆదేశం ప్రధాన మంత్రికి ఇంతకాలం పట్టింది.

ఇప్పుడు ఈ సమస్య ఇట్లా పరిష్కారం కావడంలో వున్న అసలు రహస్యం వేరే వుంది. ఒకప్పుడు పశ్చిమ రాజ్యాలు, ఆగ్నేయ ఆసియాలో తమ హక్కుల రక్షణకు ఈ పశ్చిమ ఇరియన్ తమ చేతుల్లో వుండటం అవసరం అనుకున్నాయి అందుకే, ఈతగాదా పైటికి పొక్కుతూ వచ్చినప్పుడల్లా, ఆస్ట్రేలియాను లేవకొట్టి, తనకు సమ్మతం కానిదే ఈ సమస్య పరిష్కారం కావడానికి వీలు లేదని చెప్పిస్తూ వచ్చాయి ఆ తర్వాత, ఈతగాదాను పెంచి నందువల్ల, ఈ పశ్చిమ ఇరియన్ కోసం ఇండోనీషియాను వ్యతిరేకం చేసుకున్నందువల్ల ఏమీ లాభం లేదని, ఇట్టి ఎత్తులవల్ల ఆగ్నేయ ఆసియాలోని తమ యోగక్షేమాలు సురక్షితం కావని పశ్చిమ రాజ్యాలు గ్రహించి, ఇప్పుడు ఈ ఒప్పందానికి సిద్ధపడ్డాయి. ముఖ్యంగా అమెరికాలో ఇట్టి ఆలోచన బలిసినందువల్ల, తిక్కిన రాజ్యాలు ఏమి చేద్దామనుకున్నా, సాగిరాలేదు అందువల్లనే ఇప్పుడు ఈ ఒప్పందం కుదిరింది ఇందుకు సమితి కృషి, సమితి కార్యదర్శి కృషి కూడా తోడ్పడ్డాయి.

ఇప్పుడు కుదిరిన ఒప్పందం మూలంగా ఇండోనీషియా ఏకీకరణం దాదాపుగా పూర్తి అయింది. డా॥ సుకర్ణో తలపెట్టిన మహాకార్యక్రమం ఇట్లా అన్ని వర్గాలకు, దేశాలకు, ఆనందం కల్గించేవిధంగా పొగివచ్చింది. డా॥ సుకర్ణో పశ్చిమఇరియన్‌లో సేనలను దింపకుండా వుంటే బాగుండేదని వాదించేవారు కొందరు వుంటారు. కాని ఆయన అప్పుడు అట్లా చేసివుండని పక్షంలో, ఈసమస్యను గురించి ఇండోనీషియన్‌ల పట్టుదల ఎంతటిదో, ఆ యా దేశాలకుగాని, సమితికిగాని అర్థం అయ్యేది కాదు. అంతేగాక ఇండోనీషియాను ఈ కృషిలో ఎన్ని దేశాలు బలపరుస్తున్నదీకూడ తేటతెల్లం అయ్యేది కాదు ఇప్పుడు ఈ విషయంలో నెథర్‌లాండ్సు వైఖరియేమి, నెథర్‌లాండ్సు స్నేహితులు వైఖరియేమి మారడానికి ఇదికూడ ఒక కారణమేనని మనం గ్రహిస్తే ఈ విషయంలో డా॥ సుకర్ణో ప్రదర్శించిన నయవేత్తృత్వం ఎంతటిదో అర్థం అవుతుంది

ఈ కుదిరిన ఒప్పందంవల్ల కొంతకాలం పశ్చిమ ఇరియన్ సమితి ఏలుబడిలో వుండవలసి వుంది అయితే 1963 తర్వాత, సమితి పరిపాలకులు, తమకు అట్లా చేయడం మంచిదని తోస్తే, పశ్చిమ ఇరియన్ పరిపాలనను ఇండోనీషియాకు పూర్తిగా అప్పగించివేయవచ్చు ఇదిగాక అక్కడ పాపువాన్‌లు ఇండోనీషియాలో చేరుతారో, చేరరో తెల్సుకోడానికి 1969లో జనవాక్యాన్ని జరిపించడానికి కూడ ఇండోనీషియా ఆమోదించింది అంటే, ఈ ఒప్పందం కోసం, తాను పూర్వం పెట్టిన కొన్ని ముఖ్యమైన షరతులను ఇండోనీషియా వదులుకుంది పూర్వం పశ్చిమఇరియన్ పరిపాలను సూత్రప్రాయంగానైనా తనపరం చేయాలని ఇండోనీషియా కోరుతూ వచ్చింది ఇప్పుడు తాత్కాలికంగా సమితి పరిపాలనకు ఆమోదించింది

ఈ పరిపాలన ధర్మకర్తృత్వం వంటిదికాదు సమితి స్వయంగా ఈ ప్రాంతాన్ని తనక్రింద వుంచుకు పాలిస్తుంది ఏదేశానికో ఆ పరిపాలనా బాధ్యతను అప్పగించదు. నానాజాతి సమితి తాలూకు ధర్మకర్తృత్వపు ఏర్పాట్లలోవున్న దోషాలు తీరిగి ఇక్కడ తల ఎత్తకుండా సమితి ఈ పనిచేయడం బాగుంది. ఇది నెథర్‌లాండ్సుకుకూడా తృప్తికరమైన ఏర్పాటు కావడం గమనార్హం.

పశ్చిమఇరియన్‌లో పరిపాలన సాగిస్తూ, శాంతిభద్రతలను కాపాడడానికి సమితి కొంత సైన్యాన్ని భారతదేశంనుండి కోరవచ్చునని తెలుస్తున్నది ఇందుకు వెయ్యిమంది సైనికులు సరిపోగలరనికూడా అంచనా వేస్తున్నారు ఈ సైన్యం కాంగోలో లాగా తీవ్రసైనికవాదులతో వ్యవహరించవలసిన అవసరంవుండదు పూర్వం మనం ఒక్కొక్కచోటికి సమితికోరికను మన్నించి సైన్యాన్ని పంపించామంటే ఏ యుద్ధవిరమణను సరిచూడడానికో పంపిస్తూ వచ్చాము. ఇప్పుడు పట్టి పోలీసు పని చెయ్యడంకోసం మాత్రమే పంపించవలసివుంటుంది అందుకు నిజంగా సైన్యాన్ని పంపించవలసిన అవసరంలేదు ఆయా రాష్ట్రాలలోని పోలీసు రిజర్వు బలంలోంచి, స్పెషల్ పోలీసు బలంలోంచి, భటులను ఏరి పంపించవచ్చు పైగా ఈబలగాని కయ్యేఖర్చుల విషయంలో కాంగోలోలాగా పేచీలులేవు ఇండోనీషియా, నెథర్‌లాండ్సు సమితి తాత్కాలిక పరిపాలన తాలూకు అన్నిఖర్చులను చెరిసగంగా భరించడానికి అంగీకరించాయి. అందువల్ల, సమితి కోరితే మనం ఈమాత్రపు సహాయం చెయ్యడానికి అభ్యంతరం వుండవలసిన అవసరం కన్పించడంలేదు.

స్త్రీలకు ప్రత్యేక కళాశాలలు

విజయవాడలో, కొత్తగా స్థాపించబడిన స్టెల్లా మేరీ స్త్రీల కళాశాలకు సమయోచితమైన ప్రత్యేకతలు కొన్ని వున్నాయి రాష్ట్రం మొత్తం మీద అన్ని రంగాలలోను ప్రసిద్ధిచెందిన కృష్ణా జిల్లాలో ఇదే ప్రప్రథమంగా ఏర్పడిన స్త్రీల కళాశాల అందులోని అది పౌరులు కళాశాల, ద్వారానూ, ఫ్రాన్సిస్కియన్ సిస్టర్సు సంస్థ సహకారంతోను స్వచ్ఛందంగా ఏర్పడిన మహిళా విద్యాసంస్థ; ఈ కళాశాల స్థాపనతో ఒక్క శ్రీకాకుళంజిల్లాను మినహాయిస్తే, విశాఖనుంచి గుంటూరు జిల్లావరకు కోస్తా జిల్లాలన్నింటిలోను మహిళా కళాశాలలు ప్రత్యేకంగా ఏర్పడిపోయాయి. రాయలసీమలోను, హైదరాబాదులోను మరికొన్ని వున్నాయి. రాష్ట్రంలో మిగిలిన జిల్లాలలో కూడా ఇదేవిధంగా జిల్లాకొక మహిళా కళాశాల ఏర్పడవలసిన అవసరం ఎంతైనా వుంది అందుకు స్థానికంగావుండే పెద్దలు గట్టిగా ప్రయత్నిస్తే, ప్రభుత్వం కూడా విధిగా తగిన సహాయం చేస్తుందనడానికి, ఇంతవరకు ఏర్పడిన మహిళాకళాశాలల చరిత్ర నిదర్శనంగా వుంది

కృష్ణాజిల్లాకు సంబంధించి నంతవరకు ఇదొక అదృష్టమనే చెప్పాలి పూర్వం బందరులో నోబుల్ కళాశాల స్థాపన ఆ ఒక్కజిల్లాకే గాక, దాని పరిసర ప్రాంతాలన్నింటికి కొత్త చైతన్యాన్ని తెచ్చింది. ఇక ఇప్పుడు విజయవాడలో లయోలా కళాశాల మాత్రమే కాక, మేరీ స్టెల్లా స్త్రీల కళాశాల స్థాపనవల్ల ఈ ప్రాంతం చరిత్రలో నవశకం ప్రారంభం కాగలదని విశ్వసించవచ్చు

చైతన్యవంతమైన సమాజానికి మహిళలలో విద్యాభివృద్ధి అవసరమని, వారికి ప్రత్యేకంగా విద్యాసంస్థలు, ప్రత్యేకమైన పాఠ్యక్రమం వుండాలనిఅందరూ అంగీకరిస్తున్నారు. కాని ఆచరణలో అందరకు తగినకృషి అటు కేంద్రప్రభుత్వం ద్వారాకాని, ఇటు రాష్ట్రప్రభుత్వం ద్వారా కాని జరగడంలేదు. సభాపేదికల నుంచి స్వంత అభిప్రాయాలను వెల్లడించే మంత్రులు, వాటిని తాము మనసారా విశ్వసిస్తున్నప్పుడు, వాస్తవరూపమిచ్చి ప్రభుత్వ విధానంగా ఎందుకు ఆచరణలోకి తీసుకురారో బోధపడదు. మహిళా విద్యాభివృద్ధికి అవసరమైన కనీసపు కళాశాలలు ఇప్పుడు మనరాష్ట్రంలో ఏర్పడి వున్నాయి. మహిళలకు అవసరమైన ప్రత్యేక పాఠ్యక్రమం సెకండరీ సాయినుంచి ప్రత్యేక విద్యాసంస్థల స్థాపనకు మన రాష్ట్రప్రభుత్వం ఇక ప్రయత్నించడం మంచిది



ఇదిగో చూడండి! చంద్రుడిరూపం మారిపోయింది.

రాజస్థాన్ కాంగ్రెస్ వ్యవహారాలు

దర్యాప్తుకు మళ్ళీ ఒక ట్రిబ్యునల్ నియామకం

న్యూఢిల్లీ, ఆగస్టు 15. రాజస్థాన్ కాంగ్రెస్ వర్గుల పార్టీ ప్రతిపాదిత కార్యకలాపాలను గురించి శ్రీ ఉదయ్‌భాయ్ దేశాయ్ సమర్పించిన నివేదిక ఆధారంగా, మళ్ళీ దర్యాప్తు జరిపేందుకు కాంగ్రెస్ అధిష్ఠానవర్గం ఒక ట్రిబ్యునల్ నియమించవచ్చునని తెలిసింది

ఇది ఇట్లా వుండెగా, క్రమశిక్షణకు విరుద్ధంగా ప్రవర్తించాడని శ్రీ దేశాయ్ నివేదికలో ఆరోపించబడిన శ్రీ కుంభారాయ్ అధ్యక్షతన ఒక సంఘం పలహామనపరించి కాంగ్రెస్‌లో తిరిగి గల పదవులన్నింటికీ రాజీనామా ఇచ్చినట్ట కూడా తెలిసింది

శ్రీ అర్యపై వచ్చిన ఆరోపణలకు పునః పరిశీలింప చేయాలనీ, అంగరక్షకోక దర్యాప్తు అవసరమనీ రాజస్థాన్ కాంగ్రెసు ప్రముఖులు అధిష్ఠానవర్గాన్ని కోరివున్నారు

కాగా, గత ఎన్నికలలో పార్టీ నేతృత్వానికి విరుద్ధంగా తాను ప్రవర్తించినట్ట కిషోరీలాల్ పూర్వం ముఖ్యమంత్రిగా వుండిన శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా వ్యాఖ్యానించినట్లు తెలిసింది అయితే ఆయన పైధైర్య విషయంలో అధిష్ఠానవర్గం నిర్ణయాన్ని కాంగ్రెస్ కార్యాలయము, అధిష్ఠానవర్గానికి వారూ కూడా తేడు పెట్టడంలేదు

శ్రీ వ్యాస్‌ను 6 నిండ్లపాటు కాంగ్రెస్‌నుంచి బహిష్కరించారన్న వార్తను ఈ వర్గాలవారు ధృవపరచినూ లేదు, ఖండించనూలేదు. శ్రీ వ్యాస్ మాత్రం తనకు అధిష్ఠాన వర్గంనుంచి ఎట్టి వర్తమానం రాలేదని అన్నారు.

శ్రీ అర్యపై ఏదైనా తీసుకొన్నా, అది అర్యాయం అందరికీ సమానమైనదిగా వుండాలనే సిద్ధాంతాన్ని అనుసరించే వుంటుందని అధిష్ఠానవర్గానికి సన్నిహితులైనవారు అన్నారు

ఉత్తరాది భాషలలోకి త్యాగయ్య కీర్తనల తర్జుమా

ప్రయత్నిస్తున్నట్లు గోపాలరెడ్డి వెల్లడి

(ఆంధ్రపత్రిక విలేఖరి)

కెల్లూరు, ఆగస్టు 17 త్యాగరాజ కీర్తనలను ఇతర భాషలలోకి అనువదింపజేసి ఉత్తర హిందూస్థానములో వాటిని ప్రచారంలోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు కేంద్ర సమాచార, రేడియో శాఖల మంత్రి కొజవాడ గోపాలరెడ్డి చెప్పారు.

